17వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,27 ఏప్రిల్ 2024


# డా. రాయవరపు సత్యభామ కళావేదిక ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వేసవి తాపంతో అల్లడిపోతున్న బాటసారుల దాహార్తిని తీర్చేందుకు డా. రాయవరపు సత్యభామ కళావేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డా. రాయవరపు సత్యభామ తెలిపారు. కాకినాడ జగన్నాధపురం చర్చిస్కేర్ పార్కు వద్ద గల రైయిన్బో చిల్డ్రన్స్ హోమ్ వద్ద హోప్ ఫర్ చేంజ్, రైయిన్బో చిల్డ్రన్స్ హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో డా. రాయవరపు సత్యభామ కళావేదిక సౌజన్యంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసారు. చిల్డ్రన్స్ హోమ్ వ్యవస్థాపకులు లక్ష్మీనాగేంద్ర అద్యక్షతన జరిగిన కార్య క్రమంలో డా. రాయవరపు సత్యభామ ముఖ్యఅతిధిగా పాల్గొని మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా డా. సత్యభామ మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతిఏటా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తు న్నట్లు చెప్పారు. లక్ష్మీనాగేంద్ర మాట్లాడుతూ డా. సత్యభామ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రానికి శ్రీకృష్ణ పరివార్ సంస్థ తరపున గ్లాసులను అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీదేవి, మణి, హేమలత, రత్నం, రాజు, డేవిడ్, సాయి, మణి పాల్గొన్నారు.









# మెట్రో సిటీ స్థాయిలో పిఠాపురం-కాకినాడ రూరల్-కాకినాడ అభివృద్ధి

- ఎంపి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పంతం నానాజీ, వనమాడి కొండబాబులను అఖండ మెజారిటీతో గెలిపించాలి
- ముమ్మర ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు



**కాకినాడ మేజర్‌న్యూస్ :** మెట్రో స్థాయిలో కాకినాడ రూరల్, పిఠాపురం, కాకినాడ అభివృద్ధి జరుగుతుందని, ప్రజలు ఆదరించి ఒక్కసారి ఉమ్మడి కూటమి అభ్యర్థులైన పిఠాపురం గ్లాసు గుర్తు పవన్ కళ్యాణ్, ఎంపి అభ్యర్థి గ్లాసు గుర్తు తంగెళ్ళ ఉదయ్, కాకినాడ రూరల్ గ్లాస్ గుర్తు పంతం నానాజీ, కాకినాడ సైకిల్ గుర్తు వనమాడి కొండబాబు లను బలపర్చి అఖండ మెజార్టీతో ప్రజల ప్రభుత్వం నెలకొల్పుకోవాలని జనసేన పార్లమెంట్ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే టి.వి.రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారంకాకినాడ రూరల్ సర్పవరంలో పెద్దయెత్తున జనసైనికులు, వీరమహిళలువెంటరాగాఇంటింటిప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అవినీతి, రౌడీయిజం, కబ్జాలు, గంజాయి పెరిగిపోయాయన్నారు. ధరలు ఆకాశాన్నంటాయని, సామాన్యుడి నడ్డి విరిచిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వమన్నారు. తమ నాయకుడు బలపర్చిన కాకినాడ ఎంపి అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ చాలా మంచివాడని, అందరికీ అందుబాటులో ఉండి, మంచి నిజాయితీగా సేవలు అందించగల సమర్థుడని అన్నారు. ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికి వెళుతున్న నాయకులకు మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సర్పవరం గ్రామంలో ఇంటింటి ప్రచారానికి పెద్దయెత్తున స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాధాన్యత వినియోగంపై ఆత్రేయపురంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. లోల్ల ఆత్రేయపురం గ్రామాలకు చెందిన ఉపాధి హామీ కూలీలతో, స్వీప్ ఆక్టివిటీ కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ డ్వామా సిబ్బంది ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలతో పాటు నూతన వధూవరులకు మరియు కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భవాని రెవెన్యూ సిబ్బంది, డ్వామ, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## కరప మాజీ ఎంపీటీసీ వైసీపీలో చేరిక

- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన కన్నబాబు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం టీడీపీ కి చెందిన కరప మాజీ ఎంపీటీసీ వైస్సార్సీపీ లో చేరారు. శుక్రవారం స్థానిక కాకినాడలోని వైద్య నగర్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయంలో, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు మరియు కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాకినాడ రూరల్ శాసనసభ్యులు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో, కరప వై.ఎస్.ఆర్.సి.పి. మండల అధ్యక్షుడు చింత ఈశ్వరరావు, జడ్పిటిసి యళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు మరియు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కరప మండలం, కరప గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ చోడపునీడి ప్రభావతి రమణ మరియు చోడపునీడి గోవిందరాజులు తెలుగుదేశం పార్టీని వీడి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి వైసీపీ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు.

## వెలిచేరులో వైసీపీని వీడి టీడీపీలో చేరిక

- కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెలిచేరు గ్రామంలో వైసీపీని వీడి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు 10 కుటుంబాలవారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించంచారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకంతో, అందరికీ మంచి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరిన వారి ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తానని ఉమ్మడి అభ్యర్థి సత్యానందరావు అన్నారు. గెలుపుకు కోసం పనిచేస్తామని చేరినవారు అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం నుంచి గంటి హరీష్ మాధురి గెలుపునుకు కృషి చేస్తామని పార్టీలో చేరినవారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవల సత్యనారాయణ, వరదా సూరిబాబు, కొప్పుల సత్యనారాయణ, కైరం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ 3వ వార్షికోత్సవం సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** బర్రి నాగేశ్వరరావు పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 3వ వార్షికోత్సవం సందర్భంగా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ట్రస్టీ వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. కాకినాడ అన్నమ్మఘాటి సెంటర్లో గల ఐస్ ప్యాక్టరి వద్ద బర్రి నాగేశ్వరరావు పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ 3వ వార్షికోత్సం పురస్క రించుకుని మజ్జిగ చలివేంద్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ట్రస్టీ అధ్యక్షత వహించగా మహాలక్ష్మి ముఖ్యఅతిధిగా పాల్గొని మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ట్రస్టీ వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా మూడవ ఏడాది బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు పి.భారతి, సత్యశాంతి, సభ్యులు సత్యవేణి, వినయ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తంగెళ్ల ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ వరాలపై కరపత్రం ఆవిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కార్యాలయంలో నాయీబ్రాహ్మణ సాధికార సమితి రూపొందించిన కరపత్రాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, ధన్వంతరి నాయీబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమి బీసీలతోపాటు నాయిబ్రాహ్మణులకు అమలు చేసే పథకాలు వివరిస్తూ ఈ రంగుల కరపత్రాన్ని ఉదయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని అందువల్ల కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాకినాడ సిటీలో సైకిల్, పార్లమెంట్ స్థానానికి గాజు గ్లాస్ గుర్తులపై ఓటు వేసి వనమాడి కొండబాబు, తంగెళ్ళలను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పప్పు దుర్గా రమేష్, తెలగ్రాపు లక్ష్మీ గణేష్, వేపాడ బాబ్జీ, కె.శివనాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి ఉండి మండలం మహదేవపట్నంకు చెందిన పొట్టా సీతారాముడు, జ్యోతి దంపతులు రూ.లక్ష విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ళకే మా ఓటు

- ఎస్సీ, బీసీలకు అన్యాయం చేసిన వైసీపీని ఓడించాలి
- ఎస్సీ, బీసీ నేతలు పిలుపు




కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జనసేన పార్టీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మంచి సౌమ్యుడని, మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి ఉన్న స్థాయికి ఎదగాడని, అందువల్ల కాకినాడ పార్లమెంట్ ఓటర్లు ఆయన గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎస్సీ, బీసీ నాయకులు కోరారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఒక్క సీటు కూడా బీసీలకు కేటాయించకుండా అన్యాయం చేసిన వైసీపీని, దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసి దాన్ని అంగీకరించిన అనంతబాబును పార్టీ నుండి సస్పెండ్ చేయకుండా రక్షిస్తున్న సీఎం జగన్, వైసీపీని ఓడించాలంటూ వారు పిలుపునిచ్చారు. శుక్రవారం విద్యుత్‌నగర్‌లో తంగెళ్ళ నివాసంలో బీసీ, ఎస్సీ వర్గాల నాయకులు మాట్లాడారు. పిఠాపురం నియోజకవర్గం చినజగ్గంపేట మాజీ సర్పంచ్ సారిపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు కాకినాడ జిల్లాలో వైసీపీ ఒక్క సీటు కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని, రెండు సీట్లు కేటాయించిన టీడీపీకి మద్దతు పలుకుతున్నామన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి నిధులు విడుదల చేయకుండా చైర్మన్, డైరెక్టర్లకు జీతాలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా బీసీలను మోసం చేసిందన్నారు. అమ్మ ఒడి పేరుతో నాన్న బుడ్డి రూపంలో తిరిగి జగన్ దోపిడీ చేశారని నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దానం లాజర్‌బాబు మాట్లాడుతూ దళితులను అవమాన పరచడమే లక్ష్యంగా ఈ ఐదేళ్ల నుంచి వైసీపీ పనిచేస్తుందన్నారు. డాక్టర్ సుధాకర్ అడిగిన సమస్యను తీర్చకుండా పిచ్చివాణ్ణి చేసి మరణించేలా చేశారని, అలాగే ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి ఇంటికి పంపిన అతనిని పార్టీ నుంచి, ఎమ్మెల్సీ పదవి నుంచి గానీ తొలగించకపోవడం దళితులకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు.

అలాంటి అనంతబాబుని వెంటేసుకొని తిరుగుతున్న కాకినాడ పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను ఓడించాలని తాము ప్రచారం చేస్తునట్లు చెప్పారు. కింది స్థాయి నుంచి ఉన్నత స్థానానికి ఎదిగిన తంగెళ్లను గెలిపించాలని లాజర్ కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, బీసీ నాయకులు మొగిలి అప్పారావు, మంగం సుబ్రహ్మణ్యం, ఏలేటి శ్రీనివాస్, సాంబత్తుల క్రాంతిపాల్గొన్నారు.

# 'రంపచోడవరం' బరిలో 12 మంది అభ్యర్థులు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్



రంపచోడవరం,మేజర్‌న్యూస్:53 రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లు పరిశీలించిన అనంతరం 12మంది అభ్యర్థులు రంగంలో మిగిలినట్టు రంపచోడవరం సబ్ కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 17 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 26 నామినేషన్ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో 17 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలన చేయడం జరిగిందన్నారు. నిబంధనలు ప్రకారం ఉన్న 12 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించడం జరిగిందని, మిగిలిన ఐదుగురి నామినేషన్లను తిరస్కరించడం జరిగిందని సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ వివరించారు.



ఆమోదించబడిన నామినేషన్ల వివరాలు : 1.కాకూరు కన్నం రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ, 2.నాగులపల్లి ధనలక్ష్మి, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ 3.మిరియాల శిరీష దేవి, తెలుగుదేశం పార్టీ 4.లోత రామారావు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) 5. దుమంతు విశ్వనాథం, రిపబ్లికాన్ పార్టీ ఆఫ్ ఇండియా 6. మద్దేటి అంజిరెడ్డి, భారత ఆదివాసి పార్టీ 7. మానుపూడి సుబ్బారావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా 8. కుంజ శీను, స్వతంత్ర అభ్యర్థి 9.పల్లాల లచ్చిరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 10.పాలడుగు లక్ష్మీప్రసన్న, స్వతంత్ర అభ్యర్థి 11.పాలడుగు వెంకటేశ్వరరావు, స్వతంత్ర అభ్యర్థి 12. బంగారు వెంకటేష్, స్వతంత్ర అభ్యర్థి.

రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కుంజం వీరవెంకట సత్య నారాయణమ్మ, తుర్రం అశోక్ కుమార్ నామినేషన్ పత్రాలు పూర్తిస్థాయిలో సకాలంలో సమర్పించనందున తిరస్కరించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. అదేవిధంగా పూనేం సత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) పార్టీ డమ్మి అభ్యర్థి, మిరియాల లోవలక్ష్మి, తెలుగుదేశం డమ్మీ అభ్యర్థి, బొడ్డపాటి రాఘవ, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ డమ్మి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించబడినవని తెలిపారు. పార్టీ గుర్తులతో బి-ఫారం లు సమర్పించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలు ఆమోదించడం వలన ముగ్గురు డమ్మీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ.జ్యోతి కృష్ణ, తాసిల్దార్లు నాగరాజు, ఏ.వి. రమణ, సత్య సులోచన, సత్యనారాయణ, చలపతిరావు, నాగమణి, డిప్యూటీ తహల్దారులు యన్.వి.వి. సత్యనారాయణ, బి.రాజు, శివ చైతన్య, విశ్వనాధ్, శ్రీధర్, బాలాజీ, సత్యనారాయణ, మూర్తి, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్లు లక్ష్మణ్, పాల్ బాబు, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ

ఆర్.ఒ.సి. నెం: 02/2024 తేది. 26.04.2024

టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో యీ దిగువ తెల్పబడిన దేవస్థానము భూములు కౌలు కాలపరిమితి ముగిసినందున నూతనముగా కౌలుకి ఇవ్వవలసి యున్నది. అందు నిమిత్తం తదుపరి కాలపరిమితి 2024-25 నుండి 2026-27 వరకు అనగా 3 సంవత్సరముల కాలపరిమితికి కౌలు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ఈ దిగువ షెడ్యూలు ప్రకారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరుపబడును కావున ఆసక్తి కలవారు పాల్గొనవచ్చును.

వివరములు

| వ. నెం. | దేవస్థానం పేరు చిరునామా | భూమి ఉన్న గ్రామం | విస్తీర్ణం స్వభావం | పాట తేదీ సమయం వారం | బహిరంగ వేలం జరుగు ప్రదేశం |
|---|---|---|---|---|---|
| 01 | శ్రీ జనార్ధనస్వామివారి దేవస్థానం, పెదపూడి గ్రామం, పెదపూడి మండలం | పెదపూడి | య.18.10 ట్లు 4 ప్రతులు | 07-05-2024 శనివారం ఉ. 10.00 ని.లకు | స్వామివారి ఆలయం వద్ద పెదపూడి |
| 02 | శ్రీ సోమేశ్వరస్వామివారి దేవస్థానం, పెదపూడి గ్రామం, పెదపూడి మండలం | పెదపూడి | య.11.81 ట్లు 3 ప్రతులు | 07-05-2024 శనివారం ఉ. 11.30 ని.లకు | స్వామివారి ఆలయం వద్ద పెదపూడి |
| 03 | శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం, దొమడ గ్రామం, పెదపూడి మండలం | పెదపూడి | య.0.40 ట్లు 1 ప్రతులు | 07-05-2024 శనివారం ఉ. 12.30 ని.లకు | సోమేశ్వరస్వామి వారి ఆలయం వద్ద పెదపూడి |
| 04 | శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం, దొమడ గ్రామం, పెదపూడి మండలం | దొమడ | య.18.03 ట్లు 4 ప్రతులు | 07-05-2024 శనివారం ఉ. 03.30 ని.లకు | స్వామివారి ఆలయం వద్ద దొమడ |

## రూ.9.66 లక్షలు శ్రీ నూకాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా 20 రోజులకు గాను శుక్రవారం జిల్లా దేవదాయ శాఖ అధికారి పులి నారాయణమూర్తి సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా, రూ.9,66,695/- ల ఆదాయం సమకూరిందని, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కె.జె.ఎం.శ్రీనివాస్, దేవస్థాన సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంఘ సభ్యులు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్ధులను గెలిపించండి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమిలో ఉన్న పార్టీ అభ్యర్ధులను గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కరణం ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పెద్దాపురంలో యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం పెద్దాపురం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఎన్నికల ప్రణాళిక కరపత్రాన్ని విడుదల చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతతత్వ బిజెపిని, బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిని ఈ ఎన్నికలలో ఓడించాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ఇండియా కూటమిలో ఉన్న పార్టీల అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరపురపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, యాసలపు రమేష్, గరగపాటి పెంటయ్య, దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మీ, చల్లా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

# శాండ్..ల్యాండ్..వైన్..మైన్ అన్ని రంగాలను జగన్ దోచేశారు

**- రాష్ట్రాన్ని కాపాడేది కేవలం కూటమి మాత్రమే**

**- అధికారంలో వచ్చిన తరువాత ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు..**

**- 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్..**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :**శాండ్.. ల్యాండ్... వైన్... మైన్ ఇలా అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి జగన్ తన కిలాడి తనాన్ని చూపించాడని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 38వ డివిజన్‌లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. కాగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు డివిజన్‌లో ప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకోవడంతో పాటు ఆ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణాల వద్దకు వెళ్లి కూలీలు, మేస్త్రులు, భవన యజమానులను కలుసుకుని ఇసుక గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా చెలరేగిపోయిందని ఆరోపించారు. ఇసుక లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆత్మహత్యల్ని ప్రభుత్వం ఎగతాళి చేసిందని, కాలంచెల్లి చనిపోయారని హేళనగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. కూలీలు పనులు లేక ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం సాయం చేయడానికి కూడా ముందుకు రావడంలేదని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి మానవత్వం లేదన్నారు. ఇసుక కొరతతో జరిగిన ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని ధ్వజమెత్తారు. వర్షాలు కురవడం, నదులు ఉధృతంగా ప్రవహించడంతో ఇసుక తీయలేకపోతున్నామని జగన్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నా అక్కడ లభించిన ఇసుక ఏపీలో ఎందుకు లభించలేదని నిలదీశారు. పక్క రాష్ట్రాలకు ఇసుక తరలించేసి కావాలనే వైసీపీ ప్రభుత్వం కృత్రిమ ఇసుక కొరత సృష్టించిందని మండిపడ్డారు. ఆయా ప్రాంతాల్లో లభించే ఇసుకను ప్రజలు తరలించుకునేందుకు ప్రభుత్వం బోడిపెత్తనం ఏంటని నిలదీశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ ప్రభుత్వ అందించదని తక్కువ ధరకు ఇసుక ఇవ్వడం జరిగింది, అలాగే ఉచిత ఇసుక పాలసీని ప్రకటించిన ఘతన చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో టీడీపీ హయాంలోని పాత ఇసుక విధానాన్నే కొనసాగించడం జరుగుతుందన్నారు. ఉచితంగా ఇసుకను తరలించేలా చర్యలు చేపడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దేవిన సోమశేఖర్, చిట్టాబత్తిన గాంధీ, నిమిషకవి వెంకటేష్, రమణమూర్తి, వీరబాబు, ప్రసాద్, ఎస్కె భాను, భాస్కరమ్మ, చంటి, వరలక్ష్మి, అమ్మాజీ, సింహా గణేష్, వై సూర్యచంద్రరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలుపాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి వరప్రసాద్ రాజీనామా



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఆమ్ ఆద్మీ పార్టీకి కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ యంగల వరప్రసాద్ శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆమ్ ఆద్మీ పార్టీకి కొవ్వూరు ఇంచార్జిగా కొనసాగుతు న్నానని ఆయన తెలిపారు. అయితే ఇటీవల కాలంలో తమ పార్టీ అధినేత కేజ్రీవాల్ అరెస్ట్ కావడం తదనంతర పరిస్థితుల్లో ఆంధ్ర,తెలంగాణలో పార్టీ పోటీ చేయనని చెప్పడంతో అనివార్య పరిస్థితులలో పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాజీనామా లేఖను పార్టీ స్టేట్ సెక్రటరీ పంపినట్లు తెలిపారు. త్వరలోనే తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు మారిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న బత్తుల ..



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, శ్రీకృష్ణపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల త్రిమూర్తులు ప్రత్యేక ఆహ్వానం మేరకు బత్తుల వారి వివాహ వేడుక లో పాల్గొన్న లిరాజానగరం నియోజకవర్గం జనసేన–తెలుగుదేశం–బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమం లో వారి వెంట జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత పదవులు

**-ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత పదవులు లభిస్తాయని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తలారీ వెంకట్రావు సూచనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షునిగా నియమితులైన తోట రామకృష్ణను పలువురు అభినందించారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రకాశం నగర్ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను తోట రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో పనిచేసి పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.కోవ్వూరు నియోజవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన తోట రామకృష్ణ పార్టీ ఆవిర్భావం నుండి చేపట్టిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విశేషమైన సేవలు అందించారని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆయన సేవలను పార్టీ తప్పకుండా వినియోగించుకుంటుందన్నారు. ప్రచార విభాగానికి అధ్యక్షుడుగా ఎన్నికైన తోట రామకృష్ణను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఘనంగా సత్కరించారు.

## సీసీ టీవీల విభాగాలను పరిశీలించిన పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం** పార్లమెంటు నియోజక వర్గ సాధారణ పరిశీలకులు కే.బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం సువిధ, సి విజిల్, ఎమ్ సి సి, మీడియా సెల్, మీడియా మోనటరింగ్ సెల్, 1950 కాల్ సెంటర్, ఎన్ వి ఎస్ పి విభాగం, చెక్ పోస్ట్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ టీవీ ల విభాగాలను పరిశీలకులు కె. బాల సుబ్రహ్మణ్యం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, సువిధా ద్వారా అనుమతుల కోసం ఆన్లైన్ ద్వారా, నేరుగా వొచ్చిన దరఖాస్తులు వివరాలు తెలుసుకున్నారు. ఆన్లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులకీ సంబందించి నేరుగా ఆయా అభ్యర్ధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయా ప్రతులను అందజేయాల్సి ఉంటుందని కలెక్టర్ మాధవీలత తెలియచేశారు. సి విజిల్ కి వస్తున్న ఫిర్యాదులను 33 నిమిషాలలోగా పరిష్కారము చేయటం జరుగుతున్నట్లు తెలిపారు. ఎమ్ సి సి ఉల్లంఘనలకు సంబంధిత నియోజక వర్గాల వారీగా రికార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆమేరకు సంభందిత రిటర్నింగ్ అధికారులు ద్వారా నోటీసు అంద చేస్తున్నట్లు తెలిపారు. మీడియా మానిటరింగ్ విభాగంలో 16 న్యూస్ ఛానళ్ల ద్వారా జిల్లాకి చెందిన ప్రతికూల, అనుకూల వార్తలను మూడు షీట్ లలో సిబ్బందిని నియమించి పర్యవేక్షణా చేస్తున్నట్లు తెలిపారు. ఆయా వివరాలను రిజిస్టర్ లలో టైం లతో కూడి నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. అనుకూల , ప్రతికూల, చెల్లింపు వార్తలను గుర్తించి ఆయా రిటర్నింగ్ అధికారులు ద్వారా అభ్యర్థులకు తెలియ చెయ్యడం జరుగుతోందని డి పి ఆర్వో కాశయ్యా వివరించారు. ఈ సందర్భన లో జిల్లా రెవిన్యూ అధికారి జి..నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్. కృష్ణ నాయక్, డి పి ఆర్వో ఐ. కాశయ్య, రూడా విసి బీ. బాల స్వామీ, మార్కెటింగ్ ఏ డీ ఎమ్. సునీల్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలకు మించిన మేనిఫెస్టో వస్తోంది

**-బుర్రిలంక ఎన్నికల ప్రచారంలో మంత్రి వేణు**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** బుర్రిలంక అన్ని వర్గాల వారికి మేలు జరిగేలా 2019 – 2024 మధ్య అమలు చేసిన నవరత్నాలకు మించిన మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడుదల చేయనున్నారని మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలం బుర్రిలంక గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు స్థానిక నాయకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధికి, జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధికి తేడా చూడాలని కోరారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అందరికీ అభివృద్ధితో పాటు సంక్షేమం అందించానని తెలిపారు. సీఎం జగన్ పాలనలో చేసిన మంచి, జరిగిన అభివృద్ధి చూసి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధిని మరింత పెంచేలా ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే గతంలో లాగానే మహిళలకు, యువతకు, రైతులకు ఇలా అన్ని వర్గాల వారికి గతంలో కంటే మరింత ఎక్కువ మేలు జరిగేలా మ్యానిఫెస్టో రూపొందిస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు మరింత సంక్షేమం అందించడమే లక్ష్యమన్నారు. జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అని మంత్రి వేణు స్పష్టం చేశారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తే జగన్మోహన్ రెడ్డి మాటలు చెప్పకుండానే చేతల రూపంలో ప్రజల అవసరాలు తీర్చారని పేర్కొన్నారు. అటువంటి నాయకుడిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మన రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలబెడతారని అన్నారు. దానికోసం ప్రజలంతా చేయవలసిందల్లా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యే చేయడం ద్వారా జగన్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

# బండారు నామినేషన్‌కు పోటెత్తిన జనకెరటం...

**-కొత్తపేటలో జనహోరు - సైకిల్ జోరు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెదేపా,జనసేన,బిజెపి కూటమి కొత్తపేట నియోజకవర్గ అభ్యర్థిగా బండారు సత్యానందరావు తమ నామినేషన్ పత్రాన్ని ఆర్డిఓ ఆఫీస్ నందు ఆర్వో జి.వి.వి సత్యనారాయణకు బుధవారం అందచేశారు. వాడపాలెం తన నివాసం నుండి తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని భారీ ర్యాలీగా తాళ్ళమ్మ గుడి దగ్గర నుండి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఎన్డీఏ పార్టీల కూటమి కుటుంబ సభ్యులు,మహిళలు,యువకులు,పెద్దలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ ఉత్సాహం ప్రజాస్పందన ఏనాడు చూడని విధంగా ఈ నామినేషన్ కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవడం చాలా సంతోషకరం ఉందని వ్యక్తం చేశారు. ప్రజల యొక్క స్పందన చూస్తుంటే మే 13న ఎన్నికల రోజున బటన్లు నొక్కి సైకిల్ గుర్తుకు ఓటు వేస్తుంటే ఈవీఎంలు కూడా తట్టుకోలేవని నియోజకవర్గంలో అఖండమైన మెజారిటీ ఖాయం అయిందన్నారు.ప్రజలలో చంద్రబాబుపై నమ్మకం పెరిగిందని,సంపద సృష్టించే దార్శనికుడు ప్రజలకు ఆదాయం తెచ్చి పంచగలిగే వ్యక్తి చంద్రబాబని అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబుకు మద్దతుగా పవన్ కళ్యాణ్ కేంద్రంలో మోడీ నిలబడటంతో డబల్ ఇంజన్ సర్కారు రాష్ట్రంలో కేంద్రంలో వస్తుందని గ్రామాలలో ప్రజలే చెబుతుంటే వైసీపీని ఇంటికి తరిమేయడం ఖాయం అయిందని ఎద్దేవాచేశారు.వైసీపీ నాయకులే మా కార్యకర్తలకు ఫోన్లు చేసి అభినందిస్తుంటే ఎన్డీఏ కూటమి విజయం తథ్యం అని వారే ఒప్పుకుంటున్నారని అన్నారు.ప్రజలందరూ ఒకే మాట సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ఉన్నారని,అది మే 13న పోలింగ్ రోజున ఓట్ల రూపంలో జూన్ 4న ఫలితాల రూపంలో వస్తుందని బండారు ధీమా వ్యక్తం చేశారు.అనంతరం అక్కడ నుండి ప్రధాన రహదారి వెంబడి ఊరేగింపుగా కొత్తపేట సాయిబాబా గుడి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాజమండ్రి రూరల్ అసెంబ్లి నియోజక

## నామినేషన్ పత్రాలు పరిశీలన ప్రక్రియ పరిశీలించిన అబ్జర్వర్ కే. బాలసుబ్రహ్మణ్యం



రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : సాధారణ పరిశీలకులు కే. బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం స్థానిక జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు నామినేషన్ పరిశీలన ప్రక్రియ ను పరిశీలించడం జరిగింది. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అభ్యర్థుల సమక్షంలో జాయింట్ కలెక్టర్, రాజమండ్రీ రూరల్ అసెంబ్లి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్.తేజ్ భరత్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా "ఎన్నికల సాధారణ పరిశీలకులు "అబ్జర్వర్ కే. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా జవాబుదారీ తనం తో కూడి నామినేషన్ పత్రాలు పరిశీలన నిర్వహించాలని సూచించారు. నామినేషన్ తిరస్కృతికి సంబందించి సహేతుకమైన కారణాలు వివరించాలని తెలియ చేశారు. నియోజక వర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణా తీరును సూక్ష్మంగా పరిశీలించడానికి సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్ నందు సా.4 నుంచి 5 వరకు మే 12 వ తేదీ వరకు రాజకీయ పార్టీలకు, ప్రజలకి అందుబాటులో ఉంటామని తెలియ చేశారు. ఎన్నికలకి సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులనైనా నేరుగా అందచెయ్యా వచ్చునని, ఫోన్ నంబర్ 8977935105 ను ఫోను ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని బాల సుబ్రహమణ్యం తెలియ చేశారు. నామినేషన్ పరిశీలనకు చెందిన వివరాలను రిటర్నింగ్ అధికారి ఎన్ తేజ్ భరత్ వివరిస్తూ, రూరల్ అసెంబ్లి నియోజక వర్గ పరిధిలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల సమక్షంలో పరిశీలన.చెయ్యడం జరిగిందఎన్నారై. నామినేషన్లు ఉపసంహరణ గడువు ఏప్రియల్ 29 మధ్యహ్నం 3 గంటలతో ముగుస్తుందని అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు తెలియ చెయ్యడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఐ. సాయి బాబా, వై వి కే అప్పారావు, బి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టండి

**-జడ్పిటిసి మాజీ ప్రతిపక్ష నాయకులు**

**సత్తి రామారెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** నిరంతరం ప్రజా సేవకే కృషి చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన వైయస్ఆర్సీపీకి తిరిగి అధికారం అందించాలని జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి అన్నారు. మండలంలోని పొలమూరు గ్రామంలో రెండవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి మాట్లాడుతూ అనపర్తి శాసనసభ్యులు డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గం అంతట అభివృద్ధి పరుగులు తీసింది అని, అందులోనూ పొలమూరు గ్రామాన్ని అభివృద్ధిలోనూ, సంక్షేమలను అగ్రగామిగా నిలపడం జరిగిందని, రానున్న ఎన్నికల్లో అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వమైన వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ప్రజలకు సుపరిపాలన అందాలంటే వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా డా. గూడూరు శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థిగా సత్తి సూర్యనారాయణ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ అంసూరు సూర్యనారాయణ, ఎంపీటీసీ సత్తి కనకా రెడ్డి, సత్తి వెంకట రెడ్డి, నల్లమిల్లి దేవి రెడ్డి, మండ శ్రీ చంద్రారెడ్డి, సత్తి అమ్మిరెడ్డి(దొరబాబు), తమలంపూడి ఆదిరెడ్డి, కొవ్వూరు శేషారెడ్డి, పంచాయతీ నెంబర్లు పాల్గొన్నారు.

# నేను లోకల్..ఎప్పుడు అందుబాటులో ఉంటా..!

**-గొందేసి ఆత్మీయ సమావేశంలో**

**వైసిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం రూరల్,మేజర్ న్యూస్ : తాను లోకల్ అభ్యర్థినని, ఎప్పుడూ అందుబాటులో ఉంటానని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చెప్పారు. గొందేసి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ జరిగింది. నిత్యం పార్టీ కోసం పనిచేస్తున్న శ్రీనివాసులు రెడ్డి వంటి నాయకులు వల్ల పార్టీ ఎంతో అభివృద్ధి చెందుతుందని, పోటీ చేసే అభ్యర్థులు కూడా చాలా ధైర్యంగా వుండ వచ్చన్నారు. గొందేసి శ్రీనివాసులు రెడ్డిని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు. సంపూర్ణ మద్దతు తెలియజేసి జగనన్నను సంరక్షించు కోవాలన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ అను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు నాయకులను పరిచయం చేశారు. సీనియర్ నాయకులు యెనుగొండ లక్ష్మి తదితరులు మాట్లాడారు.

## అందరం ఓటేద్దాం - ప్రజాస్వామ్యాన్ని బలపరుద్దాం

**- ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ**



**పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :** అందరం ఓటేద్దాం– ప్రజా స్వామ్యాన్ని బలపరుద్దామని పెద్దాపు రం మండల ఎంపిడిఓ మరియు ఎంసిసి కన్వీనర్ ఎం.ఉషారాణి అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలో వడ్లమూరు గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.యస్. ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి మన ఓటు చాలా విలువైనదని, ఓటు హక్కును ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని, ఓటు యొక్క విలువను ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కళావతి, సచివాలయ సిబ్బంది, ఎ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు, ఎన్.ఆర్.ఇ.జి.యస్. సిబ్బంది శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం,మేజర్న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మ వారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులురాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పులిదిండి, వసంతవాడ, తాడిపూడి గ్రామాలలో ప్రచారం నిర్వహించిన చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని పులిదిండి వసంతవాడ, తాడిపూడి గ్రామాలలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి జగన్ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రతీ గడపకు అందించామని, మరలా అఖండ మెజారిటీతో గెలిపిచాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, సర్పంచులు గాదిరాజు రామకృష్ణంరాజు, ముదునూరి వెంకట సుబ్బలక్ష్మి గణపతిరాజు, వేముల శ్రీనివాస్, వాడపల్లి దేవస్థానం పాలకమండలి సభ్యులు పెనుమత్స సురేష్ రాజు, కేత ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా నేడే వరుణ్ తేజ్ రోడ్ షో



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామం నుండి పవన్ కళ్యాణ్ తరపున సినీ నటుడు కొణదల నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్ జనసేన పార్టీ తరపున గొల్లప్రోలు మండలంలో తాటిపర్తి వన్నెపూడి సెంటర్లో ప్రసంగించి చందుర్తి చేబ్రోలు మల్లవరం దుర్గాడ గ్రామాల మీదగా రోడ్డు షో నిర్వహిస్తారని శుక్రవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు పవన్ కళ్యాణ్ నివాసంలో జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచకర్ల సందీప్ కుమార్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పిల్లా శివశంకర్ పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ప్రారంభమైన జాతీయస్థాయి 'ఇస్పార్క్-2024'

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో నిర్వహించనున్న 'ఇస్పార్క్-2024' టెక్నికల్ సింపోజియం ఈసిఈ సెమినార్ హాలు నందు ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రత్యేక అతిథిగా కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కెఎస్‌పిఎల్) సిఇఓ మురళీధర్, గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్‌ఎం.కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యువి.రత్నకుమారి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఈసిఈ విభాగాధిపతి డా.బి.లీలాకుమారికన్వీనర్‌గాను, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్‌గా డా.కె.ఝాన్సీరాణి వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా సాంకేతిక రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలకు దోహదపడతాయన్నారు. ఇస్పార్క్-2024 ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, టీమ్‌వర్క్, సాంకేతిక అంశాలపై పట్టు సాధించడం మరియు ప్రజంటేషన్ స్కిల్స్ పెంపొందుతాయన్నారు. కెఎస్‌పిఎల్ సిఇఓ మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు తమలోని



జ్ఞానాన్ని వెలికితీసి సాంకేతిక అంశాలపై పట్టు సాధించి సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటునందించాలన్నారు. టెక్నికల్ సింపోజియం ద్వారా అన్వేషణ, సృజనాత్మకత మరియు సాంకేతిక పరివర్తన స్ఫూర్తిని వెలికితీస్తుందన్నారు. రెక్టార్ ప్రొ.కెవి.రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వినూత్న ఆవిష్కరణలు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, స్టార్టప్‌లకు టెక్‌ఫెస్ట్‌లు మంచి వేదికగా నిలుస్తాయన్నారు. టెక్‌ఫెస్ట్‌ల ద్వారా విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకుని సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న సాంకేతిక అంశాలను తోటి విద్యార్థులతో పంచుకోవాలన్నారు. ఫెస్ట్‌లు నూతన సాంకేతిక విషయ పరిజ్ఞానం పెంపొందించేలా రూపకల్పన చేయాలని విద్యార్థులకు



సూచించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజంలో క్లిష్టమైన సమస్యల పరిష్కారం కొరకు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. టెక్నికల్ సింపోజియంలో భాగంగా లేటక్స్, పిసిబి డిజైన్, డ్రోన్ టెక్నాలజీ, కేడెన్స్ అనే అంశాలపై వర్క్‌షాప్‌లు, సర్క్యూటిక్స్, క్విజ్, పేపర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, హాకథాన్‌లపై వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని కన్వీనర్ డా. బి.లీలాకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు ఎస్.నరేష్, బి.అభిషేక్ రాజ్, ఆర్.అఖిలేష్ కిరణ్, సాయి చరణ్, పి.వి.కావేరీ, జి.అశ్రిత మంధార, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల వేమవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కందుల దుర్గేష్ తనయుడు డా. కృష్ణతేజ



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం, పెరవలి మండలం, పిట్టల వేమవరం గ్రామంలో ఏప్రిల్ 26వ తేదీ శుక్రవారం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ తనయుడు డా. కందుల కృష్ణ తేజ ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కమలం గుర్తుపై ఓటు వేసి రాజమండ్రి పార్లమెంటరీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ని అలాగే గాజు గ్లాస్ గుర్తు పై ఓటేసి జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవికుమార్ మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ మండల గ్రామ తెదేపా జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో బాహుబలిగా వైసిపి పార్టీ

- బలహీన పడుతున్న కూటమి





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో ఎన్నికల సమయం దగ్గర పడే కొలది ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపే లక్ష్యంగా రాజకీయ వ్యవహారాలకు పదును పెడుతున్నారు. జనసేన వైసిపి అభ్యర్థులు పవన్ కళ్యాణ్ వర్సెస్ వంగా గీత మధ్య పిఠాపురం రాజకీయం హాట్ హాట్ గా మారింది. పిఠాపురాన్ని ఏమైనా గెలవాలన్న దృఢమైన సంకల్పంతో పిఠాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాథం ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉంటూ నియోజకవర్గంలో పార్టీకి మంచి పట్టు పెంచుకున్నారు. విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతిఒక్కరి మద్దతు కూడగట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని పిఠాపురంలో గెలిపించేందుకు పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీకి అనుకున్నంత ఓట్లు శాతం కనిపించడం లేదని, అలాగే పట్టణ గ్రామీణ ప్రాంతాలలో జనసేన పార్టీకి నాయకత్వలోపము కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. ఇప్పటివరకు పిఠాపురంలో జనసేన టిడిపి మధ్య మాటల యుద్ధం తెలిసిందే. పిఠాపురంలో జనసేన టిడిపిలో సమన్వయ లోపం కారణంగా కూటమి పార్టీ అభ్యర్థులకు ఓటమి భయం వెంటాడుతుందంటూ కొందరు పేర్కొంటున్నారు. మరోవైపు పిఠాపురం వైసీపీ అభ్యర్థి వంగా గీత గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మద్దతు పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం మరి.

## యాతగిరికి బృహతి ప్రసాదం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ మాధ్వ సభ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు విజయవంతంగా నిర్వహించబడిన బృహతి సహస్ర యాగములో సేవలందించిన కమిటీ యువజన విభాగ అధ్యక్షులు మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేషును మధ్య సభ కమిటీయాగ ప్రసాదంతో నూతన వస్త్రాలను అందించి దంపతులను సన్మానించారు. అధ్యక్షులు రాచూరి రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ బృహతి సహస్ర యాగ ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని ఉత్తరాది మఠ యతివరేణులు సత్యాత్మతీర్థ స్వామీజీకి అందజేసి వారిచే ఆవిష్కరింప చేయడమే కాక ప్రత్యేక ఆశీస్సులను కమిటీ సభ్యులకుమరియు యాగ సేవా కర్తలకు అందించడంలో మద్వేష్ విశేష కృషి చేశారని కొనియాడారు. గురువుల ఆశీర్వచన బలంతో బృహతి సహస్ర యాగం ఎంతో విజయవంతమైందని సుమారు నూట నలభై ఏడు సంవత్సరాల చరిత్ర కలిగిన మధ్వ సభ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా అత్యంత పుణ్యప్రదమైన హెూమాన్ని నిర్వహించామని చెప్పారు. యాగ నిర్వహణ సమయంలో సుధా పండితులకు సహాయ సహకారాలు అందిస్తూ సేవాకర్తలను పూర్ణాహుతి సమయంలో అందరి చేత గురు నామస్మరణ చేయించడానికి చేసిన సేవ ఎంతో విశేషమని ప్రస్తావించారు.

కమిటీ కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు మాట్లాడుతూ బృహతి సహస్ర యాగ నిర్వహణ బాధ్యతను ఉత్తరాదిమఠ ప్రత్యేక అధికారి సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్ స్వీయ పర్యవేక్షణలో జరగడం అందులోనా వివిధ ప్రాంతాల నుండి సుధా పండితులు ఈ క్రతువులో భాగస్వామించడం మేమంతా చేసుకున్న అదృష్టంగా ప్రస్తావించారు. సుధా పండితులు విజయ సింహాచార్, రఘోత్తమాచార్, రఘు ప్రేమాచార్, సుమంత్ ఆచార్ పాటిల్, రామచర్, హృషికేశచర్ వంటి పండిత దిగ్గజాలను తీసుకురావడమే కాక వారి అందరి చేత బృహతి సహస్ర యాగ విశేషాలతోపాటు నారాయణ, లక్ష్మి,వాయు, తో పాటు మధ్వాచార్యుల మహిమలను కూడా వివరించడం పట్ల శేషగిరిరావు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. యాతగిరి మద్వేష్ మాట్లాడుతూ మాధ్వ గృహస్తుల ఆధ్యాత్మిక ప్రగతిని ఆకాంక్షించే కమిటీ సభ్యుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే తన ప్రథమ కర్తవ్యంగా ప్రస్తావించారు. బృహతి ప్రసాద వస్త్రాన్ని అందించి అభినందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, జమ్మి కృష్ణారావు లు సత్కరించినవారిలో ఉన్నారు.

## ఉపాధి హామీ పనులు పారదర్శకంగా ఉండాలి - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మండలంలోని ఎంట్రికోన, దేవగుప్తం, గుండెపూడి, ఎస్.పల్లిపాలెం, డి.రావులపాలెం లలో విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు పారదర్శకంగా ఉండాలని, మస్తర్‌లో ఉన్న హాజరు, ఫీల్డ్ లో పనిలో ఉన్న కూలీల సంఖ్యలో తేడాలు కనుగొంటే ఫీల్డ్ అసిస్టెంట్లు పై చర్యాలుంటాయని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో సచివాలయాలలో ఎన్నికల కోడ్ అమలు తీరు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, సిబ్బంది హాజరు, పన్నుల వసూలు పై సమీక్ష జరిపారు, వాహనాలు తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉద్యోగులు చిత్త శుద్ధితో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పిల్లి శ్రీనివాస్, రామచంద్రమూర్తి, మృదుల, జ్యోతి, మల్లాయమ్మ సచివాలయం, పంచాయతీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# తునిలో టీడీపీకి భారీ షాక్

### - యనమల కృష్ణుడు గుడ్ బై ..!- టికెట్ ఇవ్వకపోవడంతో నిర్ణయం

**కాకినాడ/తుని, మేజర్ న్యూస్ :** ఏపీలో ఎన్నికల వేళ కాకినాడ జిల్లాలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా తుని రాజకీయాల్లో కీలకంగా ఉన్న సీనియర్ నేత యనమల కృష్ణుడు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఇప్పటికే రెండుసార్లు తునిలో టీడీపీ టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయిన ఆయన.. మూడోసారి టికెట్ ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అన్న యనమల రామకృష్ణుడు తో విభేదాల నేపథ్యంలో ఆయన టీడీపీకి గుడ్ బై చెప్పేసినట్లు తెలుస్తోంది. ఇవాళ రేపట్లో వైసీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

వైసీపీకి పట్టున్న కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో మంత్రి దాడిశెట్టి రాజాకూ, యనమల రామకృష్ణుడు కుటుంబానికీ మధ్య ఎప్పటి నుంచో వార్ ఉంది. గత రెండు ఎన్నికల్లో యనమల కుటుంబం నుంచి వైసీపీ నేత దాడిశెట్టి రాజా మీద పోటీ చేసిన యనమల రామకృష్ణుడు సోదరుడు కృష్ణుడు ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఎన్నికల వేళ యనమల కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఈసారి కృష్ణుడికి కాకుండా తన కుమార్తె దివ్యకు యనమల రామకృష్ణుడు తుని టికెట్ ఇప్పించుకున్నారు. దీంతో ఆగ్రహంగా ఉన్న యనమల కృష్ణుడిని నేరుగా చంద్రబాబే పిలిపించి మాట్లాడారు. అయినా ఆయన వెనక్కి తగ్గలేదు. తొలుత దివ్యకు సహకరించేందుకు సిద్ధమన్న కృష్ణుడు.. ఆ తర్వాత అన్న రామకృష్ణుడు తనను పిలిపించి మాట్లాడలేదని అలిగి దూరంగా ఉండిపోతున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నేత దాడిశెట్టి రాజాతో టచ్‌లోకి వెళ్లారు. వైసీపీ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో టీడీపీని వీడుతున్నట్లు శుక్రవారం ప్రకటించారు. త్వరలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకోనున్నారు.

# సమాజమే దేవాలయం అనేది టీడీపీ నినాదం

### - సమాజం ఉన్నదే దోపిడీకి అనేది వైసీపీ నినాదం
### - 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో వనమాడి కొండబాబు







కాకినాడ, మేజర్ న్యూస్ : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఆనాడు అన్న నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే, సమాజం ఉన్నదే దోపిడీకి అనే నినాదంతో జగన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నాడని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొండబాబు స్థానిక 38 వ డివిజన్ నందు పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. స్థానిక మిలిటరీ రోడ్డు 46 వ డివిజన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి పార్టీ డివిజన్ ఇన్చార్జి ఉమ్మిడిశెట్టి గోపాలకృష్ణ మరియు వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల కాలంలో పెంచిన నిత్యవసర వస్తువులు ధరలు, కరెంటు చార్జీలు, ఇంటి పన్నులతో బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, జగన్ రెడ్డి ధన దాహంతో తయారు చేయిస్తున్న కల్తీ మద్యంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా జగన్ రెడ్డికి చలనం లేదని, మరల జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే ఈ సారి ప్రజల అవయవాలు కూడా అమ్మేస్తాడని, ద్వారంపూడి లాంటి దోపిడీదారుడుని కాకినాడ నుండి తరిమేందుకు కాకినాడ నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, మమతా శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్, కొల్లాబత్తుల అప్పారావు, డివిజన్ నాయకులు ఎ.వి.డి.మెంటారావు, పలివెల లక్ష్మి, నానావరుపు సుబ్రహ్మణ్యం, ఇంటి శ్రీను, మజ్జి రాంబాబు, చీకట్ల సత్తిబాబు, సీరం అప్పారావు, ముగ్గల్ల బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## అలూమ్ని ఆడిటోరియంలో ఘనంగా యుసిఇకె క్రీడా దినోత్సవ వేడుకలు






**కాకినాడ,మేజర్‌న్యూస్:** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు యుసిఇకె క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఉప కులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు.వి.రత్నకుమారిలు వేదికనలంకరించారు. యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్ సభకు అధ్యక్షత వహించి వార్షిక నివేదికను సమర్పించగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ క్రీడలు మనిషికి ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని, అందుకే పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు క్రీడలను ఒక భాగం చేయాలన్నారు. విద్య, ఆరోగ్యం, వృత్తిపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని సూచించారు.

రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ క్రీడల ద్వారా పట్టుదల, కార్యసిద్ధి మెరుగుపడి ఒత్తిడిని జయించవచ్చునన్నారు. ఎందరో క్రీడాకారులు సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహకారం లేని రోజుల్లో దేశ ప్రతిష్టను నిలబెట్టారని, అటువంటివారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మాట్లాడుతూ జీవితంలో ఎదగడానికి చదువే కాకుండా ఆటపాటలను కూడా భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతీ మనిషిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభకు కృషి తోడైతే సాధించలేనిది ఏదీ లేదన్నారు. అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకొనేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యలో రాణించాలనుకునే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనట్లయితే ఇంకా బాగా రాణించగలరన్నారు. ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం నిర్వహించాల్సిన కళాశాల వార్షికోత్సవ వేడుకలను వాయిదా వేశామని, సార్వత్రిక ఎన్నికల అనంతరం ఈ వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ డివిజన్ పెద్దలతో మాలకొండయ్య సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మే 13వ తారీఖున జరిగేటటువంటి ఎన్నికలలో బిజెపి కూటమి అభ్యర్థులు విజయం కోసం శుక్రవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య సాంబమూర్తి నగర్ మండలంలో ఆరో డివిజన్ సెంట్రల్ మండలంలో నాలుగు ఐదు డివిజన్లో పర్యటించడం జరిగింది. నాలుగో డివిజన్లో పైడా వెంకటనారాయణ నివాసంలో ఆ డివిజనుకు సంబంధించిన పెద్దలతో సమావేశం అవ్వడం జరిగింది. అనంతరం ఆరో డివిజన్లో ఏడిద కృష్ణమూర్తి పర్యవేక్షణలో సమావేశమై అనంతరం అక్కడే ఉన్నటువంటి చెప్పులు కుట్టే షాప్ దగ్గర ఆ షాపు యజమానితోపాటు వారి కష్టాలు ఇబ్బందులు తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైడా వెంకటనారాయణ, వత్సవాయి వరాలబాబు, దిలీప్ కుమార్ సదనని, కెంగన హరిప్రసాద్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ బహిరంగ సభ విజయవంతం చేయండి

- పంతం నానాజీ
- కోటిపల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో

### కొవ్వాడ గ్రామంలో బూత్ కమిటీలకు అవగాహన సదస్సు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేడు నిర్వహించే బహిరంగ సభ ను ప్రతీఒక్కరూ విజయవంతం చేయాలని జనసేన టిడిపి బిజెపి రూరల్ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ పిలుపునిచ్చారు. కొవ్వాడ గ్రామంలో జనసైనికులు గ్రామ సర్పంచ్ కోటిపల్లి ఉమా సతీష్ కోటిపల్లి శ్రీను ఆధ్వర్యంలో మండల జనసేన అధ్యక్షుడు కరెడ్ల గోవిందు అధ్యక్షతన బూత్ కమిటీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంతం నానాజీ రూరల్ ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెండెం రామకృష్ణ తదితర టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ ఈనెల 27న ఇంద్ర పాలెం గ్రామంలో పవన్ కళ్యాణ్ నిర్వహించే వారాహి యాత్రకు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కలిసికట్టుగా పనిచేసి చుట్టుపక్క గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చేటట్లు ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఎలక్షన్ కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డబల్ ఎంట్రీలు, దొంగ ఓట్లపై బూత్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని, సైనికులంతా కష్టపడి పని చేస్తే 30 వేల పైచిలుకు మెజార్టీలతో నానాజీని గెలిపించుకుంటామని సూచించారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకుడు రెడ్డిపల్లి కిషోర్, జనసేన ఎస్సీ సెల్ నాయకులు పాండ్రంకి రాజు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి శ్రీను, టిడిపి, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.